# సంపాదకీయము

అందరికీ ప్రణామములు. సమర్థ గురువు, పరమ పూజ్యనీయులు శ్రీ లాలాజీ మహారాజ్ వారి 148వ జయంతి శ్రీరామచంద్ర చైతన్య స్రవంతి భక్తి శ్రద్ధలతో జరుపుకొను పవిత్ర సమయములో మనము సమావేశమైనాము.

పూజ్య లాలాజీ కారణ జన్ములు. విశ్వములోని ఆధ్యాత్మిక చైతన్యము అధోగతికి లోనైన సంధర్భములో, ప్రకృతి దానిని సరిదిద్దుటకు తగిన సామర్థ్యము కల మహా పురుషుని తయారు చేయు క్రమములో, 1873వ సంవత్సరము, వసంత పంచమి రోజు, ఫిబ్రవరి 2వ తారీకున ఈ భువిపై అవతరించినారు. వారు అత్యంత ఆధ్యాత్మిక శక్తి సంపన్నులు. ఒక వ్యక్తి వారి ఎదురుగా నిలబడినంతనే అతని పూర్వాపరములు వారికి ద్యోతమగును. దీపము వున్నచోట శలభములు చేరు విధముగా ఆ ఆధ్యాత్మిక మహోన్నతుని వద్దకు అనేకమంది తమ ఆధ్యాత్మిక దిశానిర్దేశము చేయు గురువు ఈయనే అని తలంచి శిష్యులుగా అభ్యాసము కొనసాగించిరి. ఆ క్రమములో పూజ్య బాబూజీ మహారాజ్ వారు అనేక ఆధ్యాత్మిక సాధనములు ప్రయత్నించి వాటిలో ఆయనకు

తగిన పురోగతి లభించక వేదనతో ప్రార్థనలు చేయు సమయములో 1922 జూన్ 3వ తారీకున పూజ్య లాలాజీ చెంతకు చేరి వారి శిక్షణలో ఆధ్యాత్మికోన్నతి సాధ్యమగునని నిశ్చయించుకొనిరి. పూజ్య లాలాజీ మహారాజ్ వారు కూడా అధోగతికి చేరిన ఆధ్యాత్మిక చైతన్యమును తిరిగి పునరుద్ధరించగల వ్యక్తి ఈయనే అని గ్రహించి వారిని తమ ప్రధాన శిష్యునిగా స్వీకరించిరి. పూజ్య లాలాజీ గారి ఆధ్యాత్మిక శిక్షణలో పూజ్య బాబూజీ గారు దిన దినాభివృద్ధి చెందుచుండిరి.

మహాత్ములు భౌతిక శరీరమునుండి నిస్క్రమించు సమయమున మానవాళి ఉన్నతికొరకు వారి ఆధ్యాత్మిక శక్తులన్నియు వారి ప్రియతమ శిష్యునికి ధారవోసెదరు. ఆ క్రమములో 1931వ సంవత్సరము ఆగష్టు 14వ తేదీన పూజ్య లాలాజీ గారు భౌతిక శరీరము విడిచి మహాసమాధి చెందు సమయమున ఆయన చైతన్యము పూజ్య బాబూజీ మహారాజ్ వారి చైతన్యములో లయమైపోయి, పూజ్య బాబూజీ మహారాజ్ వారికి “నేను నీవు ఒకటైనాము” అనే సందేశము వచ్చినది. 1945వ సంవత్సరములో వారి గురుదేవుల కృపవలన పూజ్య బాబూజీ మహారాజ్ వారు విశిష్ట మూర్తిమత్వముగా అవతరించి, విశ్వములోని అన్ని ఆధ్యాత్మిక మార్గముల అధిపతులు తమతమ సంస్థలను వారి చైతన్యములో

లీనము చేసిరి.  రాబోవు 1000 సంవత్సరములవరకు మానవ చైతన్యస్థితిని ఉన్నతగతులకు తీసుకొనిపోవు ఆధ్యాత్మిక చైతన్యస్థితి శ్రీ రామచంద్ర చైతన్యముగా పరిణమించినది.  వారి సాధనా విధానములో సాధన చేయువారికే కాక అందరికీ మార్గదర్శనము చేయు శక్తిగా వారి చైతన్యము పరిణామము చెందినది.

ఈ పవిత్ర సమయములో పూజ్య బాబూజీ స్మరణలో గడుపుతూ వారినుండి ఉప్పొంగు ఆ చైతన్యస్థితిని గ్రోలి ఆధ్యాత్మిక మార్గములో పురోగతి చెందుటకు నిరంతరము ప్రయత్నము చేయుదము.  వారి కృపాసాగరము మనందరిని ముందుకు నడిపించవలెనని ప్రార్థిస్తున్నాను.

- వి.రామం

# <u>ప్రాణాహుతి యోగశక్తి ద్వారా ఆధ్యాత్మిక శిక్షణ</u>

**- పూజ్య బాబూజీ మహారాజ్**

నా గురువర్యుల కృపచే నేను ప్రజాసామాన్యానికి తెలియని ఒక గొప్ప రహస్య మర్మాన్ని వెల్లడి చేయడానికి ప్రయత్నిస్తాను. శ్రీ కృష్ణపరమాత్మ, వివేకానందస్వామి, నా గురువర్యుల వంటి మహోన్నత వ్యక్తి ఒక మనిషి జీవిత గమనాన్ని అంతటిని మార్చివేయడం ఒక మహాద్భుతం. ఇది ఏ విధంగా జరుగుతుంది?

ఇది అంతా తాను మారవలెననే సంకల్పం ఆ వ్యక్తిలో ఉండుట వలనే కాని, గురువు కేవలం నామమాత్రంగానే కారకుడని కొందరు సంశయాత్ములు చెప్పవచ్చు. అట్టి శక్తే శ్రీ కృష్ణపరమాత్మకు ఉంటే కురుక్షేత్ర సంగ్రామాన్ని తీసికొని వచ్చుటకు బదులు దుర్యోధనునికి హృదయ పరివర్తనను ఏల కలిగించలేదు? అందుకు వారు ఒక నిరర్థక వ్యక్తిని లేక నిర్జీవ వస్తువును మార్గదర్శకునిగా స్వీకరించి మహాయోగిగా మారిన ఎవరో వ్యక్తిని గురించిన కథలనేకములను చెప్పవచ్చుకూడ. కాని వాస్తవ తత్వమును తెలిసికొనే ప్రయత్నానికి ఇది ఆటంకం కానవసరం లేదు. ఎందువలన అనగా దైవం అనుసరించే విధానాలు అనూహ్యమైనవి. కొందరు తమ స్వీయ

ఆలోచనా పైఖరి కారణంగా మోసపోతారు, కొందరు దివ్య కృప (Divine grace) చే జ్ఞాన దీప్తిని పొందుతారు.

శ్రీకృష్ణపరమాత్మకు ఎవరినుండి తేజో ప్రకాశం వచ్చింది; అనే ప్రశ్న వేస్తే, ఆయన స్వయం ప్రకాశకుడని సమాధానం యిస్తాను. కాని అప్పుడు ఆ జిజ్ఞాసువు తాను, తదితరులు కూడ స్వయం ప్రకాశకులమని, అంతటితో తాత్విక పరిశోధన అంతా పరిసమాప్తమైందని భ్రమించి తప్పుదారిపట్టనవసరం లేదు. హృదయ తపనకు తర్క సంబంధమైన ఊహ చింతనలు ప్రత్యామ్నాయములు కావు. తర్కం ఎక్కడో ఒకచోట ముందుకు పోయే మార్గం లేక ఆగిపోయినప్పటికి హృదయం సంతృప్తి నొందదు.

ప్రాణాహుతి సంకల్పశక్తి ద్వారా పనిచేసి ఎల్లప్పుడు సత్ఫలితాల నిస్తుంది. ఆధ్యాత్మిక శిక్షకుడు సాధకుడి మనస్సును తీర్చిదిద్దుటకు తన సంకల్పాన్ని ప్రయోగించినట్లైతే అది అమోఘమైన సార్థక ఫలితాలను యిస్తుంది. కాషాయ దుస్తులను ధరించిన వెంటనే గురువృత్తిని చేపట్టిన అనేక స్వాములవార్లు తమ శిష్యులు తాము చెప్పినదంతటిని శ్రద్ధగా వినినప్పటికి కుక్కతోకవలె వంకర ప్రవృత్తి కలవారుగ మిగిలిపోతున్నారని వాపోతారు. కారణం స్పష్టమే. ఆ స్వామివారు తమ సంకల్పాన్ని ప్రయోగించక పోయి

యుండవచ్చును లేదా ఆయన ఆ శక్తి లేనివాడై యుండవచ్చును. కొందరు గురువులు కష్టతరమైన, మానసిక ఒత్తిడిని కలిగించే అనేక పద్ధతులను సాధన చేయమని చెప్పి తమ శిష్యులను వారి ఖర్మకు వారిని వదిలేస్తారు. ఆ పద్ధతుల ఫలితము గురువుకు తెలియదు; శిష్యుడు కూడ తన విచక్షణా జ్ఞానాన్ని ఉపయోగించుటకు శ్రద్ధ వహించడు. ఫలితం శిష్యులకు అంతర స్థౌల్యము, బుద్ధి మాంద్యం, స్వేచ్ఛా రాహిత్యం; గురువులకు అవినీతి, పతనం నైతిక నికృష్టత్వం. గురువులకు బోధించుటకు తమకుగల హక్కుపై మాత్రమే ధ్యాస ఎక్కువ; కాని తమ శిస్యుల ఎడల తమ కర్తవ్యబాధ్యతలను గురించి ఏమాత్రం పట్టించుకోరు.

సమర్థుడైన శిక్షకుడు ప్రాణాహుతి యోగశక్తి ద్వారా సాధకుని మనస్సులోని నీచ ప్రవృత్తులను బలహీనం కావించి, అతని హృదయాంతరాళంలో దివ్యతేజో బీజాన్ని నాటును. ఈ ప్రక్రియలో శిక్షకుడు అపార దివ్య శక్తి (Divine infinite power) ప్రేరితమైన తన స్వీయ సంకల్పశక్తిని ఉపయోగించును. ఒకవిధంగా అతడు "దానిని' (that) గుర్తెరిగి దానినే తన సంకల్పమనే కటకం ద్వారా సాధకుడి హృదయంపై కేంద్రీకృతం చేస్తాడు. మొదట్లో సాధకుడికి ఎటువంటి అనుభూతి ఉండక పోవచ్చును. కారణం అతడు ఇంద్రియాల ద్వారా

మాత్రమే అనుభవం పొందుటకు అలవాటుపడినాడు, కాని దివ్యశక్తి యింద్రియాలకు అతీతం. కొంతకాలం తరువాత అట్టి ప్రాణాహుతి ఫలితాలు అతడి అనుభవానికి రావచ్చు. అవి అతడి ముఖ్యాంగాలు పని చేసే విధానాలలోను, అతడి మానసిక ప్రవృత్తులలోను సూక్ష్మమైన మార్పుల రూపంలో కూడా ఉంటాయి.

ఈ విధానానికి పోలిక ఇంద్రజాల, వశీకరణ విద్యలలో అపరిష్కృతంగా కనపడుతుంది. వాటి ఫలితాలు ప్రాణాహుతి ఫలితాలకు విరుద్ధమైనట్టివి. ఈ క్షుద్రకళలలో వశీకరణ కర్త భౌతిక శక్తి ఆధారంతో తన సంకల్ప శక్తిని ఉపయోగిస్తాడు. వశీకరణానికి గురైన వ్యక్తి సంకల్పం బలహీనమై వశీకరణ పారవశ్యమైకం నుండి మేల్కొనిన తరువాత మందకొడిగాను, హృదయం బరువెక్కునట్లు గాను ఉండుట గమనించును. వశీకరణ కర్త శక్తి మీదను, వశీకరణకు గురైన వ్యక్తి యొక్క లోబడే తత్వం మీదను ఆధారపడి ఏదైన ఒకానొక వ్యాధి నయం కావచ్చు. ఒకానొక మానసిక ప్రవృత్తి కొంతవరకు అణచిపెట్టబడి ఉండవచ్చు. కాని ఆ ప్రభావం ఎంతో కాలం నిలవదు. భౌతిక వస్తువులను కాని, మానసిక రూపాలను కాని, ఏకాగ్రత కోసం లక్ష్యాలుగ ఉపయోగించి చేసే కొన్ని తీవ్ర మానసిక, శారీరక సాధనలచే వశీకరణ శక్తి పెంపొందుతుంది. ఈ సాధనలు తరచు మానసిక

వైకల్యానికి, ఉన్మాదమునకు దారి తీస్తాయి. ఒక్కొక్కప్పుడు వాటిఫలితంగా శారీరకవైకల్యాలు కూడ సంభవిస్తాయి. ఈ విధమైన సాధన చాలాకాలం తరువాతనే విజయవంతమవుతుంది. దాని ఫలితంగా మహా అయితే కొంత భౌతిక శక్తిని సంపాదింప వీలవుతుంది. అది కూడ పరిమితమైనదై ఆ శక్తి ఉన్నంత వరకు కొన్ని రకములైన కోరికలు నెరవేరుటకు మాత్రమే ఉపయోగపడుతుంది.

ప్రాణాహుతి శక్తి పవిత్ర మనస్సు ద్వారా పని చేయు ఒక దివ్య శక్తి అనే విస్పష్టమైన నిర్ణయానికి సాధకుడు యీ పాటికి వచ్చి ఉండవచ్చు. మనస్సు ఏ విధంగా పరిశుద్ధం కావింపబడుతుంది? అది ఏ విధంగ ఆ దివ్యశక్తితో అనుసంధింపబడుతుంది? మన ఆలోచన శాశ్వతంగా దైవంతో కలుపబడినప్పుడు యివి జరుగును. ఈ సమాధానం చెప్పడానికి సులభమే. మరి ఆలోచనను దైవంతో శాశ్వతంగ కలపడం ఎట్లు? దానికి అనేక సమాధానములు యీయబడ్డాయి. కాని నా హృదయాంతరం నుండి ఉప్పొంగి పైకి వెడలిన రహస్యం ఏమిటన ఆ పనిని చేసేవారు, చేసినవారు, చేస్తున్నవారు నా గురువర్యులే అని. నా గురువర్యులను నేను చూసినప్పుడు ఆయన తేజస్సుతో నా హృదయం నిండిపోయింది.

ఆయననే నిరంతరం నా ప్రభువుగా, నా గురువుగా, నా ఆత్మగా స్మరించడం మొదలెట్టాను. నిజమైన అన్వేషకులు ఎల్లరు ఆయనను పొందెదరు గాక! తథాస్తు!!!

* * *

నిద్రాణమైన స్థితిలో ఉన్న మానవునికి ప్రాణాహుతి నూతన జీవితాన్ని ప్రసాదిస్తుంది. మానవులకు ప్రత్యేకించబడిన అత్యున్నత స్థితిని చేరడంకోసం మనలను తయారు చేస్తుంది. అంతేకాదు, పురోగతికి ప్రతిబంధకంగా ఉన్న వాటినన్నిటినీ తొలగిస్తూ మనలో పరివర్తన తీసుకొని వస్తుంది. సత్‌తత్వప్రాప్తికి నిజమైన అర్థము "మరణానికి మరణము", "అంతానికి అంతము". వ్యక్తి ఈ స్థితిలో లీనమైనచో మార్గము సుగమమైనట్లే. భారతదేశంలో చాలామందికి ప్రాణాహుతి అంటే ఏమిటో తెలియనంతగా కాలం మారిపోయింది. చాలా వరకూ అంతరించి పోయిన మూలానికి నా గురువర్యులే వెలుగును ప్రసాదించినారు. మానవాళికి ఆయన ఇచ్చిన సందేశం ఏమంటే "ఓ బంధితులారా, ఇప్పుడు విముక్తులు కావడానికి ఇక ప్రయత్నించడం మొదలు పెట్టండి".

- **పూజ్య బాబూజీ మహారాజ్**

# ఆధ్యాత్మిక మేల్కొల్పు

- శ్రీ కె.సి.నారాయణ

మార్గములోని ప్రియతమ తోటి ప్రయాణీకులకు,

1. కేంద్రమునుండి విరివిగా ప్రవహిస్తున్న ఆ దివ్యకృప వసంతపంచమి సందర్భముగా కలుగుతున్నదన్న విషయము మన అందరికి ఎరుకలోనున్నదని తెలియనగును. ఈ వేడుక ప్రారంభమైనప్పటినుండి ఆ ఆనందసాగరములో మునిగి ఇంకను అందులో మనము ఓలలాడుచున్నాము. వాస్తవానికి ఎప్పుడైతే మన హృదయాలన్నింటిని తన కోవెలగా మార్చుకొని కొనసాగాలని గురువుగారు సంకల్పించినారో అప్పటినుంచి కొన్నివేళలందు ఎరుకతోనో మరికొన్ని వేళలందు స్పృహలేకనో మనందరము ఆ ఆనందసాగరములో జీవిస్తున్నాము. ఆధ్యాత్మిక ప్రయాణము ప్రారంభించడానికి ముందే మనమందరము ఆ ఆనంద సాగరములో జీవిస్తున్నాము. ఆధ్యాత్మిక ప్రయాణము ప్రారంభించడానికి ముందే మనమందరము బుద్ధిపూర్వకముగా ఆయనను శరణుజొచ్చాము. ఒక కొత్త శకము ఉద్భవానికి ప్రపంచము సిద్ధమవుతున్నది. నెమ్మదిగా భౌతిక వాదము పైదొలగి ఆధ్యాత్మిక జీవన విధానములను స్వాగతిస్తున్నది. ఇది యొక

డాంబిక ప్రకటన యని కొందరు అనుకొన వచ్చును, అయితే ఒక ఆధ్యాత్మిక వ్యక్తికి ఆ ఆధ్యాత్మిక మేల్కొల్పునకు సంబంధించిన సూచనలు స్పష్టముగా కనిపిస్తున్నాయి.

2. సాధారణ ప్రజానీకానికి ఆధ్యాత్మిక మేల్కొల్పు ఒక సర్వ సాధారణ విషయమై నున్నది. ఒకప్పుడు ఋషులు మరియు సాధుపుంగవుల యొక్క హక్కుగా భావించబడిన ఈ ఆధ్యాత్మిక మేల్కొల్పు సామాన్య ప్రజానీకానికి అందుబాటులోనికి వచ్చి వారి జీవన లక్ష్యమును సాఫల్యము చేసుకొనుటకై దోహదపడుచున్నది. ఎందరో ఒక ఉత్తేజ భరితమైన జీవనమును గడుపదలచుకొన్నారు. మనలో ఎందరో ఉన్నత చైతన్యస్థాయిలలో ఉంటూ మానవాళి యావత్తునూ ఒక మృగతుల్యమైన జీవనమునుండి ఉద్ధరించుటకై ఎల్లవేళలా ప్రార్థనను సలుపుతున్నారు. వారు గడ్డాలు పెట్టుకొని చినిగిన వస్త్రాలతో మరియు కాషాయ పట్టు పీతాంబరములతో మనకు కనిపించరు. అయితే వారు నిక్కచ్చిగా మన మధ్యనే ఉన్నారు. ఎవరైతే అటువంటి వ్యక్తుల ఉనికి యొక్క ఉనికి అనుభూతిచెందగలరో వారు ఈ విషయమై ఒక ధృడాభిప్రాయమునకు వచ్చెదరు. అయితే నా నమ్మకము ఏమిటి అంటే అక్కడ ఆధ్యాత్మిక పయనములో కేవలము మేల్కొల్పునకు మించి ఇంకా ఎంతో యున్నది.

3. అంతిమ లక్ష్యసాధనకై మనము చేసెడి ప్రయాణము మన ఆత్మల పరిణామము మరియు మానవులుగా పరిపూర్ణ ఎదుగుదలకు మనకు మంచి అవాశము మరియు మార్గమును ఎంచుకొనే వీలు ఉన్నది. నిజానికి మేల్కొల్పుతోపాటు మనము ఎదగాలి. అప్పుడే మన జీవితములో నిజమైన పరిపూర్ణతతో పాటు భిన్న విషయాల నడుమ ఏకత్వముతో కూడిన ఒక దృక్పథము మనకు ప్రాప్తిస్తుంది. ఇది ఒక సమిష్టి పద్ధతి. దీని ద్వారా ఏర్పడు మేల్కొల్పు మనలో నవ్యతను కోరెడి మానవ మనస్సులకు భంగము కలిగించదు. అటులనే మానవ హృదయాలలో ఉన్న కోర్కెలను మరియు మన వ్యక్తిగత ఆత్మల వ్యక్తీకరణమునకు అడ్డు తగలదు. మేల్కొల్పు తద్వారా కలిగెడి జ్ఞానము సహజముగానే సమతుల్యము మరియు సహకార సహజీవనములతో కూడిన ఒక జీవితము గడపటానికి దారి తీస్తుంది. భేదభావములతో యితర ప్రాణులను దోచుకొనవలెను అన్నటువంటి అనారోగ్యకరమైన దుర్బుద్ధి అంతమై, సర్వత్రా ఆ ప్రియతముని అనుభూతి చెందాలి. "ఎల్లరు రామ్ రామ్ అని భజన చేస్తారు. అయితే నేను మాత్రము ఓ ప్రియతమా, ప్రియతమా" అని భజిస్తాను అని గురువుగారు అన్నారు.
4. నిజాయితీతో కూడిన అత్యంత దృఢమైన మన కోరిక ఏమిటంటే గురువుగారు మనకు అందించిన మార్గమును అనుసరించడమే

మరియు ఆధ్యాత్మిక ఉన్నతిని పొందుతూ అహంకారపు పొరలను చీల్చుకొని మన ఉనికిని తెలిపే ప్రాంతాలను తెరచుకుంటూ ఎట్టకేలకు సర్వసృష్టికి మూలమును చేరుటయే. గురువుగారి పిలుపు మహిమాన్వితమైనది. అందుచేతనే మనము నడుములు బిగించి కొదమ శింగాలవలె ఆయన అడుగు జాడలను అనుసరిస్తున్నాము. ప్రారంభదశలో మన మౌలిక సాధనా స్థితులు భిన్నముగా ఉన్నప్పటికినీ నిజమైన ఉత్సాహముతో సాధన చేయటము ద్వారా మనము ప్రవేశించిన మరియు అనంతముపైపు మనము కొనసాగిస్తున్న ఆధ్యాత్మిక యాత్ర పట్ల మరింత చైతన్యవంతులము కాగలము.

5. తొమ్మిదవ ఆదేశము "ఇతరులలో ప్రేమ మరియు భక్తి పూరితమైన భావనలను మేల్కొలుపునట్లు నీ జీవితమును ఉత్తమముగా మలచుకొనుము" అంటూ గురువు గారు మనల్ని ప్రేరేపిస్తారు. ఈ ఆదేశమును ఖచ్చితముగా మనము అనుసరిస్తే మనలో పరిణితి తీసుకురావటానికి మేల్కొల్పు కొరకు మనము వేచి ఉండక్కర లేదు. యదార్థముగా మనము ఒక ఆలోచన కాని, ఒక అనుభూతి కాని, ఒక నమ్మకము కాని, ఒక అలవాటు కాని లేదా మనము చేస్తున్న పని ఇవన్నీ మనము ఇదివరకే చేస్తున్నదాని కన్న కాస్త ఉన్నతమైనదిగా ఉన్నప్పుడు మనము మన చైతన్యమును అంతమేరకు పెంచుకొన్నట్లే. కొద్దిపాటి

ఉన్నత చైతన్యము మార్గములో మనల్ని ఎంతో ముందుకు తీసుకువెడుతుంది. ఎట్టకేలకు ఆధ్యాత్మిక ప్రయాణము అంటే పూర్తిగా ఎరుకలేని జీవితమునుండి పూర్తిగా ఎరుకలో కొనసాగించెడి ఒక జీవనము అని చెప్పవచ్చును. అటువంటి జీవనము మరింత నిండుదనముతో మరింత అర్ధవంతమైన మరియు చాలా ఆనంద దాయకమైన జీవనము వైపు మనము వెళతాము. ఈ పయనములో చీకటినుండి వెలుతురు వైపు, బాధనుండి స్వీకారమువైపు, తీర్మానము చేయటము నుంచి ప్రాప్తించిన దానిని గ్రహించడము వైపు, అటులనే ప్రాముఖ్యములేని స్థితినుండి గుర్తింపువైపు మరియు వ్యాధినుండి పరిపూర్ణ స్వస్థతవైపు చివరిగా ఎడబాటు నుండి ఐక్యతవైపు మనము వెళ్ళటము జరుగుతుంది.

6. ఆధ్యాత్మిక యాత్రలో మనము వేసెడి ప్రతి అడుగు ఊహా పథములో అడ్డంగా నిజానికి మనము ఆ అడుగులో ఎడమనుంచి కుడివైపుకు కదులుతున్నాము. దాని వెంబడే ఒక సరళమైన చలనము మనల్ని ఆవతలి అడుగుకు తీసుకు వెడుతుంది. అచ్చట మనము కుడినుంచి ఎడమవైపునకు కదులుతాము. వాస్తవానికి పరానుభూతి సంస్థ (Imperience) వారు తయారుచేసిన పరమపద సోపాన పటము (Game of Life)లో రెండు అడుగులు ఉన్నాయి. ఒకటేమో ప్రతియొక

చైతన్యస్థాయికి సంబంధించినది మరియొకటి ఎడమనుండి కుడివైపునకు సంబంధించినది. ఆ రెండు అడుగులు కూడా ఒక చైతన్యస్థాయికి సంబంధించినవేనని అందరికీ తెలిసే ఉంటుంది. ఆ విషయము అతి చక్కగా మరియు నిష్కర్షగా (frank) మన గురువుగారు వ్రాసిన “అనంతునివైపు(Towards Infinity)” పుస్తకములో చిత్రీకరించబడినది. విశ్వచైతన్యములోనికి ప్రవేశించాలంటే అటువంటి పది అడుగులు మనము దాటాల్సి ఉంటుంది. ఒక క్రమ పద్ధతిలో ఆధ్యాత్మిక జీవనములోని పాఠములు స్వయముగా ఆ భగవంతుడే మనకు నేర్పును. నా ప్రశిక్షకులైన (Trainer) మా తండ్రిగారు ఇలా అనేవారు, “ఆయన ఎంత కరుణామయుడు అంటే మనము అంచెలు అంచెలుగా పైకి ఎదగడానికి ప్రతి అడుగున అవకాశమును కల్పిస్తారు. మనకు బలము కావలెననిన మనకు కష్టాలను కలిగించి వాటిని ఎదుర్కొనడము ద్వారా మనల్ని మరింత బలవంతుని చేస్తాడు. అలాగే అభివృద్ధి కావలెను అనిన మనకు దృఢమైన శరీరము మరియు మెదడును ప్రసాదిస్తాడు. ఆలాగే మనకు ధైర్యము కావలెను అనిన ఆయన ప్రమాదాలను సృష్టిస్తాడు, తద్వారా వాటిని ఎదుర్కొని మన ధైర్యమును చాటుకొంటాము. మనకు ప్రేమ కావలెను అనిన బాధలో ఉన్న వ్యక్తులను మన సహాయానికై

పంపిస్తాడు.  మనకు వివేకము కావలెను అనిన చిక్కుముడి ప్రశ్నలను మనకు ఒసంగి వాటిని పరిష్కరించడము ద్వారా మన వివేకము వెలుగులోనికి వస్తుంది.  భగవంతుడు మనకు పాఠము నేర్పే విధానము అంత తేలికగా అర్థము కాదు. అయిననూ ఆయనకు మనపట్ల అపారమైన ప్రేమ ఉన్నదని మనకు ఎరుక కలిగినపుడు మనము అమితానందము పొందుతాము".  పిండదేశమునకు సంబంధించిన ప్రశ్నావళి పత్రములు నీయొక్క ఎదుగుదలను మరియు మార్గములో నీ యొక్క పురోగతిని విశ్లేషించుటకు ప్రతి సాధకుడు తన ప్రయత్నములో నిజాయితీతోనూ మరియు స్పష్టతతోనూ ఉండాలని,  వేరుగా చెప్పనక్కరలేదు.

7. వారిని ఒక ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడానికి అది ఏ అడుగు అయినా సరే దాన్ని అనుసరించడానికి మనము ఆలోచనలు, భావాలు, అనుభూతులు, నమ్మకాలు, అలవాట్లు మరియు చర్యల ద్వారా మనము పనిచేస్తాము.  ఒక అడుగులో మనము నైపుణ్యము సంపాదించిన వెంటనే ఆ పైమెట్టుకు మనల్ని మనమే నెట్టుకు పోతాము.  ఇంతవరకు మనము ఎడమనుండి కుడికి ఒక ఎన్నుకున్న పరిధిలో పయనిస్తూ ఎప్పుడైనా పూర్తి చైతన్యములోనికి ప్రవేశించవచ్చును.  అనగా అదియే జాగృతితో కూడిన ఒక స్థితి.  ఎటువంటి బుద్ధిపూర్వకమైన ప్రయత్నము

చేయకనే ఇతరులు అటువంటి జాగృత స్థితిలోనికి సహజంగా ప్రవేశించబడినట్లు వారు తెలుసుకుంటారు. మనలో చాలామందికి అలాకాక ఖచ్చితముగా శ్రమపడితేకాని అడ్డముగాను నిలువుగాను ఆధ్యాత్మిక యాత్రలో వెళ్ళడానికి వీలుండదు. ఎడమనుండి లేదా కుడినుండి మనము కదులుతున్నప్పుడు మనకు అంతరాయము కల్గి వెలుతురు కనబడకుండా పోతుంది. అటువంటి సమయాన గురువుగారి మీద ఆధారపడడమే మనకున్న ఏకైక మార్గము. మరియు గురువుగారు మార్గములో మనల్ని ముందుకు నడపడానికి ఎల్లప్పుడు సిద్ధముగానే ఉంటారు.

8. నిజమైన సాధన జరిగినప్పుడు మనకు కలిగెడి అనుభవాలు లేక మనము ఎదుర్కొనే పరిస్థితులు అంత సులువుగా ఉండవని మీరు గమనించి వుంటారు. మనకు చాలా చిక్కుముడితో కూడిన సందర్భాలు తరచు సాధనలో ఎదురవుతూ ఉంటాయి. మన గమనము నిటారుగా ఉంటుంది అని నేను ఎన్నో సందర్భాలలో చెప్పి ఉన్నప్పటికినీ అది మెలికలతో కూడుకొని ఉంటుంది. మనము ఎన్నోసార్లు మెట్లనుండి కాలుజారి మళ్ళీ పాతాలతో నేర్చుకుంటూ అదే మెట్లు ఎక్కుతాము. కొన్నివేళలలో మనము రెండు మెట్లపై ఉన్నట్లు తెలుసుకుంటాము. అవి వివేక వైరాగ్యమునకు సంబంధించినవి.

ఎన్నోసార్లు మన యాత్రలో మనము వెనుకబడి పర్లేదులే సరైన మార్గములోనే ఉన్నాము అని మనకు మనము వెన్నుతట్టుకుంటాము. కొన్ని సమయాలలో మనము రెండు అడుగులు ముందుకు వేసి మూడు లేక నాలుగు అడుగులు వెనక్కి వస్తాము. దీనికి గల కారణము మనము ఆధ్యాత్మిక జీవనములో పాఠాలను తిరిగి నేర్చుకోడానికే.

9. ఒకటి ముఖ్యముగా మనము గుర్తుపెట్టుకొనవలసిన విషయము ఏమిటి అంటే యాత్రలో పయనిస్తున్న అన్ని ఆత్మలు ఒకే ఉద్దేశముతో పయనిస్తున్నాయి. అదేమిటంటే తాము ఎవరు అని తెలుసుకొనటానికే. మన గురువుగారు అందరిలా మార్గములో పయనిస్తున్నారని చెప్పినప్పుడు అది మనకు ఒక విడ్డూరము అని అనిపిస్తుంది, ఎందుచేతనంటే మనము ఇతరులను మనదైన కొలతబద్దలతో అంచనాలు వేసి వాళ్ళు ఆస్తికులనో లేదా నాస్తికులనో, మంచివారనో లేక చెడ్డవారనో చెబుతూ ఉండేవారము. గురువుగారు ఇలా అంటారు "ఈ అభిప్రాయము మీకు కొత్తదనిపించవచ్చును, మీరు కొద్దిగా ఆగి సమస్యను (గమ్యమును) పరిగణలోకి తీసుకొని ఉంటే మీరు తప్పక ఒక నిర్ణయానికి వచ్చి ఉండెడివారు. అదేమిటంటే మీరు అందరు మీ ఇంటివైపే పయనిస్తున్నారని, అనగా ఏ యింటినించి మీరందరు విధి వైపరీత్యము చేత వేరుగావింపబడి ఒకరినొకరు

పరాయివారుగా భావించారో ఆ యింటివైపు అని అర్థము. (అమృతవర్షిణి 118) వాస్తవానికి అక్కడ ఉన్నది ఒకటే ఆత్మ, మరి మిగతా అహంభావము, అహంకారములు కేవలము ఇవన్నీ కూడా కల్పితాలు లేదా భ్రమలు. వేదము ఘోషిస్తున్నది, "ఏకం సత్ విప్రా బహుధా వదంతి'. ఈ వాక్యము అక్షరాల నిజమే. మనము పయనిస్తున్న ఆధ్యాత్మిక యాత్రలో మనము తెలుసుకోబోవు సత్యము ఇదియే. చిత్రమేమిటంటే మనము ఎద్దైతే అవుతామో అవన్నీ భ్రమలే మరియు వెనకకు పయనిస్తున్న అనంతము మనల్ని నిర్విరామముగా ఉంచుతుంది. అందుచేతనే మన పయనము ముందుకు సాగుతుంది.

10. మనము సత్యపథములో ముందుకు వెడుతూ గమ్యానికి చేరువయే కొద్దీ ఎన్నో భగవత్ లక్షణాలు మనకు ప్రసాదింపబడుతాయి. చాలా గొప్పదైవ లక్షణాలు వాటిలో సాధనకు సంబంధించినవై వుంటాయి. అవి ఉత్సాహ భరితంగా మనము మార్గములో పురోగమించుటకు సహకరిస్తాయి. మనము సాధన చేస్తున్నకొద్ది అలాగే ప్రగతిపథములో ముందుకు వెడుతున్న కొద్ది మనకు ఒక ప్రత్యేక స్థానము ఉన్నదని మరియు ఇతరులు మన సమక్షంలో అంత సౌకర్యవంతంగా వుండరని, అలాగే మనకు కూడా వారి

సమక్షంలో సౌకర్యవంతంగా వుండదాని మనము అనుభూతి చెందెదము. మీకు బాగా తెలిసిన విషయాన్ని మళ్ళీ ముచ్చటించడము నా ఉద్దేశము కాదు. వైరాగ్యము అనునది ఒక ముఖ్యమైన దైవిక లక్షణము. అదియే మనల్ని జీవితములోని ఒడుదుడుకులను అలాగే మంచి చెడులను సమతౌల్యముతో స్వీకరించి ముందుకు వెళ్ళేలా చేస్తుంది. తరువాత లక్షణము మొదటి దానికి విరుద్ధముగా కనబడినను ఒకరిని ప్రేమించడము లేదా ప్రేమించబడడములో యిమిడిపోవుటకు ప్రయత్నము చేయడము, ఇదియే నిజమైన వివేకము మరియు ఇక్కడే జీవితపు పరమార్ధము మనకు బోధపడుతుంది.

11. ఈ మౌలిక ఆధ్యాత్మిక గుణగణాల మిశ్రమము వలన మన ఉనికి మనకు తెలియవస్తుంది. మన ఆత్మ ఒక ప్రత్యేకతను సంతరించుకొని ప్రకటించుకోడానికి సిద్ధపడుతున్నది. మనమే కేంద్రబిందువు అని మరియు మన చుట్టూరా గుత్తులు గుత్తులుగా ఎన్నో జీవరాసులు ఉన్నాయని ఏదో ఒక రకముగా అవి మనతో ముడిపడియున్నాయని మనము ఆలోచింప ఆరంభిస్తాము. ఒక నిమ్నస్థితికి చెందిన సహకారము ప్రారంభము అవుతుంది. అక్కడ యితరులకు సహకారము అందించినప్పుడు దానివలన కలిగెడి లాభాల గురించి మనము

బేరీజు వేసుకుంటాము. అపరిపక్వమైన మన ఆత్మ తన తిరుగుబాటు గుణములను వెలువరిస్తుంది. వాతావరణమును మరియు పరిస్థితులను మార్చుటకై ప్రయత్నిస్తుంది. సహజంగానే ఈవిధంగా చేయుటవలన విజయాలు తక్కువ అవటమేకాక చాలా సందర్భాలలో సంపూర్ణ ఓటమి ఎదురవుతుంది. అప్పుడు మనము ఒకరిపై నొకరు ఆధారపడవలసియున్నదన్న విషయము తెలియవస్తుంది. అటువంటి సందర్భమున మన నమ్మకాలను మార్పిడి చేసుకొని మన చుట్టూరా ఉన్న ఇతర ప్రాణులపట్ల సహకార సుహృద్భావనలను పెంపొందించుకొనెదము. కేవలము మాటామంతితోనే సరిపెట్టుకొన్న చోట మమేక భావము లేక మమతాను రాగాలు చోటు చేసుకుంటాయి.

12. అప్పుడు మనము ఆత్మ విశ్వాసము, బలము, ఎంచుకొన్న మార్గము పట్ల ప్రగాఢ భక్తి విశ్వాసాలు పెంపొందు స్థితికి వస్తాము. మన బలాబలాలు మరియు ధైర్యసాహసాలు వీటి అన్నింటికి మించి ప్రేమ మరియు ఎంచుకొన్న మార్గము పట్ల భక్తి శ్రద్ధలు అధికము అవుతాయి. ఇవన్నీ మనకు సులువుగా బోధపడాలి అంటే మనలో కలిగే సోదరసోదరీ భావాలు ముఖ్యంగా సత్సంఘములో మరియు భండారాలలో కలిగెడి అనుభూతులవలన మార్గములో మనము ఎక్కడ ఉన్నాము,

ఇంకా ఎంత పయనించాల్సి ఉంటుంది అన్నది బోధపడుతుంది. మనమందరము లక్ష్యసాధనలో ఉన్నప్పటికిని మరియు మార్గములో ఎంతో దృఢముగా ఉన్నప్పటికినీ మనము ఏదో దారి తప్పినట్లు లేదా సరైన గురువు లేక మార్గదర్శి కొరకు మనము వెతుకులాడుతున్నట్లు అనుకుంటాము. మార్గదర్శిపై మనము ఆధారపడుట తొలుత నామ మాత్రముగా ఉన్నప్పటికినీ అది చిగురించి వృద్ధిచెందుతుంది. అలాగే మొక్కలు ఏపుగా ఎదగాలంటే వాటిని శ్రద్ధతో నీరు పోసి నార్లు పీకి సరైన పద్ధతిలో కత్తిరించడము వలన అవి నిటారుగా పెరుగుతాయి. అలాగే మనము మార్గదర్శి విషయములో అంతే జాగరూకతతో శ్రద్ధాభక్తులతో ఉన్నప్పుడు మనము సైతము ఉన్నత స్థితి గతులకు వెళ్ళటములో ఎటువంటి సందేహము ఉండదు. గురువర్యుల పట్ల శరణాగతి వాస్తవానికి ఈ స్థితిలోనే పెంపొందుతుంది. అంతకు ముందు మనము గురువర్యులను ఇదిరకే శరణు జొచ్చాము అన్న మాటలు కేవలము ఉత్తుత్తివే. అవి నోటినుండి వచ్చినవే కానీ గుండెలోపలినుండి వచ్చినవి కావు.

13. నిజమైన గురువు మనల్ని ఆ భగవంతునితో అనుసంధానపరుస్తారు. అప్పుడు మనము ఆయన సంకల్పమునకు అక్షరాల బద్ధులై వ్యవహరిస్తాము. అప్పుడు

మన ప్రతి శ్వాస ఇలా ఘోషిస్తుంది. "ఓ ప్రభూ ఇది నా సంకల్పము కాదు, జరుగుతున్నదల్లా నీ ఇచ్ఛానుసారమే". ఈ స్థితికి రావడానికి ముందు మన స్థితి ఒక భయంకరమైన అస్థిరతతో కూడుకున్నది. ప్రారంభ దశలలో శరణాగతి "నా బాగోగులు మంచిగా ఉన్నంతవరకే నీ సంకల్పము చక్కగా ఉంటుంది." అనే భావంతో వుంటుంది. కానీ ఒకసారి ఈ స్థితికి మనము చేరగానే మన జీవితములోని ప్రతి అడుగులోనూ భగవంతుడు వ్యాపించి ఉండటం గురించి అణుమాత్రము సందేశము ఉండదు. జీవితములో మనకు తగిలెడి గాయాలు భౌతికమైనవి, ప్రాణమునకు సంబంధించినవి, మేధస్సుకు సంబంధించినవి, ఇంకా ఆ పైస్థాయిలో ఉన్న గాయాలు సైతము తన బానిసపై ఆయనకుగల మృధుపైన ప్రేమ మరియు ఆసక్తివలన మటుమాయమగును.

14. అప్పుడు మనము గురువుగారితోపాటు దైవకార్యములో పాలు పంచుకోనారంభిస్తాము. అదియును మన అంతర్ దృష్టి (Intuition) పనిచేయనారంభించిన వెంటనే మనము జీవించడానికి గల అసలు ఉద్దేశము బోధపడుతుంది. అప్పుడు మనము ఆత్మ విశ్వాసముతో గురువుగారిపై మనకున్న దృఢమైన నమ్మకము వలన ఇతరులకు మార్గదర్శనము చేయనారంభిస్తాము. ఇటువంటి సందర్భాలలో మన

సంకల్పము తిరుగులేనిదై ఉంటుంది. ముఖ్యముగా సేవకు సంబంధించిన కార్యకలాపములయందు ఇతరులకు సేవ చేయడంలో మరియు వారి ఆధ్యాత్మిక ఎదుగుదలలో మార్పు తీసుకురావడానికై మనకు ఎన్నో సాధనములు బహుమతుల రూపములో గురువుగారినుండి లభిస్తాయి. సృష్టి కార్యములలో కూడా తనవంతు పంచుకోడానికి గురువు గారు మనకు అందజేస్తారు. అలా ఆ స్థితికి వచ్చినప్పుడు దానిని ప్రపన్న ప్రభువు అని అంటారు. అప్పుడు మనలో దివ్యమైన మార్పు కలిగి ఆధ్యాత్మిక శక్తులు, సూత్రాలు మరియు మూలమునుండి వెలువడే శక్తులపై మనకు ఆధిపత్యము కలుగనారంభిస్తుంది. అప్పుడు అతి అల్పమైన మన ఆత్మల పట్ల ఎరుకయే యుండదు. అంతా ఆయన సామ్రాజ్యమే, మరియు ఆయన శాసనమే అని తెలియవస్తుంది. అక్కడ ఉన్నది అంతా ఏకత్వమే మరియు మనము ప్రేరణ పొందితిమి, వివేకవంతులమైతిమి, కావున అక్కడ మనము ‘ఇది’ మరియు ‘అది’, ‘ఇప్పుడు’ మరియు ‘ఎప్పుడు’ అన్న ఎరుక ఉండదు. అంతా యాంత్రికముగా జరిగిపోతాయి.

ప్రణామములు.

**(బోధయంతి పరస్పరస్పరం.Vol.10.1. Spiritual Awaking కు తెలుగు అనువాదకులు శ్రీ బి.వి.రమణ)**

# చేయూత

- శ్రీమతి ఎ. సీతాలక్ష్మి

ప్రియాతిప్రియమైన పూజ్య గురుదేవులకు, శ్రీరామచంద్ర చైతన్య స్వరూపులైన మహానుభావులందరి చరణాలకు శతకోటి వందనములు. బసంతపంచమి శుభాకాంక్షలు. శుభాభివందనలు.

"బసంత పంచమి" వస్తోంది అనగానే హృదయంలో ఆనందతరంగాలు ఉప్పొంగుతాయి. ఏదో సంతోషం. ఎంతో ఉత్సాహం. తెలియని దివ్యానుభూతి. ఇది మనందరి అనుభవం. మాటలలో వ్యక్తపరచలేనిది. కేవలం భావనలో అనుభవించవలసినది మాత్రమే.

"మహాత్ములు యాధృచ్ఛికముగా జన్మించరు, ప్రపంచము వారి రాకకై గాఢ ఆకాంక్షతో ఎదురు చూచినపుడు వారు జన్మిస్తారు. ఆవిధముగా ప్రకృతి శక్తి మానవరూపములో సమర్ధగురు మహాత్మా శ్రీ రామచంద్రజీ మహారాజ్ రూపములో యీ భూమిపై అవతరించినది. భగవంతుని సంకల్పానుసారం వారు శక సంవత్సరం 1794 మాఘమాసం బసంత్ పంచమి రోజున (ఇంగ్లీషు కాలమానం క్రీ.శ. 1873 వ సం.రం ఫిబ్రవరినెల 2వతేదీన జన్మించిరి" (శ్రీ లాలాజీ మహారాజ్ కథ – 3వ పేజీ, ముద్రణ 2010)

ఆయన రాకకు ముందుకాలమైన మధ్యకాలీన యుగము, ఆధునిక యుగము కూడా భారతదేశపు సమకాలీన చరిత్రలో చీకటి దశలుగా పరిగణించబడ్డాయి. ఆధ్యాత్మికత కోసం పరితపించేవారికి అది కరువైన రోజులు.

అట్టి కాల పరిస్థితులలో వెలుగుకోసమై గాఢ ఆకాంక్షతో పరితపించిన వారిలో మనందరం కూడా తప్పక ఉండి ఉంటాం. అందుకే ఆయన రాకతో పుడమి పులకరించింది. మనందరికీ, ఇంకా ఎందరికో, ఎప్పటికీ అందరికీ ఆయన చరణ సన్నిధికి వచ్చే సౌభాగ్యం, మహాభాగ్యం వరంలా దొరికింది. రామచంద్రులు ఇద్దరు కాదు. ఒక్కరే. చైతన్యం ఒక్కటే. విశ్వజనీనం. విశ్వవ్యాపితం.

శ్రీరామచంద్ర చైతన్యమే తాముగా, ఆ ప్రాణమే శ్వాసగా, తమ జీవితాలను జీవించడమేకాక ఇతరులను కూడా ఆ రకంగా మలచడానికి అంకితం చేసిన, చేస్తున్న మహానుభావుల కనుసన్నలలో శిక్షణపొందుతున్న మనందరం ఎంతో అదృష్టవంతులం. ఇంతకంటే కావలసినది ఏముంది?

మానవునిలోని చైతన్యాన్ని, అధోస్థాయినుండి, అత్యున్నత స్థాయివరకు, మలచడానికి విచ్చేసిన సమర్థగురువు రూపంలో శిల్పకారుడు ఆయన. లోపల ఎక్కడో దాగిన ఆ దివ్యత్వాన్ని

వెలికితీసే క్రమంలో సున్నితంగా మలుస్తూ, అవసరమయినప్పుడల్లా ప్రాణం పోస్తూ, సంస్కారపూరిత ఈ శిలలను, దివ్యచైతన్య శిల్పాలుగా, మలిచి ప్రాణం పోస్తున్నారు. ఈ మహాయజ్ఞంలో అందరం సహకరించాలి. పాలుపంచుకోవాలి.

ఈ సందర్భంలో పూజ్య బాబూజీ మహారాజ్ చెప్పిన “తేలికగా పయనించండి” అన్న విషయం స్ఫురణకు వస్తుంది. “రైల్వేశాఖవారు తోటి ప్రయాణీకుల సౌకర్యార్థమై రైలు ప్రయాణీకులందరికీ “తేలికగా పయనించుము” అని సామాన్యంగా సూచిస్తారు. సాక్షాత్కార మార్గంలో ప్రయాణం చేసేవారికి కూడా యిది వర్తిస్తుంది. సంస్కారములు, మొదలైన వాటి రూపంలో ఉన్న సామాగ్రి భారంతో కృంగిపోతూ, మార్గాన పయనిస్తున్నామని మనకు తెలుసు. మన ప్రయాణం సౌకర్యంగా ఉండాలంటే ఆ భారం నుండి విముక్తులం కావాలి. అది రెండు విధాలుగా నెరవేరుతుంది. మొదటిగా రైలు ప్రయాణంలో బరువు సామాగ్రినేవిధంగా రైలు గార్డుకు అప్పగిస్తామో అదేవిధంగా ఈ ప్రయాణంలో కూడా బరువు సామాగ్రిని గురువు ఆధీనానికి అప్పగించి దాని భారం నుండి విముక్తి పొందాలి. వేరే మాటల్లో అది శరణాగతి భావాన్ని తెలియజేస్తుంది. మన సామాగ్రినంతటిని గురువుకు అర్పించినపుడు, వాటి జంఝాటనా భారంనుండి స్వేచ్ఛను పొందుతాం. వేరొక పద్ధతి, వాటి

భోగాన్ని కొద్దికొద్దిగా అనుభవిస్తూ వదిలించుకుంటూ పోవాలి. కానీ అది సుదీర్ఘమైన విసుగు పుట్టించే పద్ధతి. మిక్కిలి కష్టంకూడా. ఏదోవిధంగా చివరకు మనం అతితేలికగా అవ్వాలి. మీరందరూ ఈ విషయాన్ని పరిశీలించి ఆ ప్రకారం నడచుకోవాలని నా కోరిక. (ఉద్గీత పేజీ. 247 మే 2009)

మన పూజ్య గురువులందరి జీవితచరిత్రలు చదివినప్పుడు వారు ఎన్నో కష్టాలను, బాధలను అనుభవిస్తున్నప్పటికీ, సత్ తత్వానికే కట్టుబడి, అత్యంత ప్రాముఖ్యమిచ్చి, దానికే జీవితం అంకితం చేశారు.

వారు చూపిన సత్యపథమార్గంలో పయనిస్తూ, సిద్ధాంతానుసారంగా పద్ధతిని పాటిస్తూ, వారిని నమ్మిన సాధకులెందరో ఇక్కడున్నా ఎక్కడున్నా, తమ వ్యక్తిగత జీవితంలో ఎన్నో క్లేశాలున్నప్పటికీ వాటికి అతీతంగా శ్రీరామచంద్ర చైతన్యంలోనే ఉండటానికి ప్రయత్నిస్తూ, ఉంటూ తమ జీవితాలను, ఇతరులకు, తోటి సాధకులకు ఆదర్శంగా ఉండేలా జీవిస్తున్నారు. వారందరికీ నా హృదయపూర్వక వందనాలు.

గురువర్యులు ఎంతో ప్రేమతో, ఉదారంగా గృహస్థుకు యిచ్చిన ఈ పద్ధతి, నమ్మి, పాటిస్తున్న సాధకులందరిలో ఎంతో మార్పును తీసుకువస్తోంది. సమత్వాన్ని తీసుకుని వస్తోంది. పంచుకోవడం,

పాలుపంచుకోవడం, స్వాంతన కలుగజేయడం, ఓర్పు, ఓరిమి, సహనం, క్షమ, సౌభ్రాతృత్వం వంటి అనేక దైవీగుణాలు కలిగించడమే కాక, ప్రకటించడంలో ఎంతో దోహదపడుతూ ఉంది. హృదయంలో ప్రశాంతతను, ఆనందాన్ని కలుగజేస్తూ ఉంది. అరుదైన, అపురూపమైన, అద్భుతమైన అనుభవాల పరపంపరను మనకు ప్రసాదిస్తూ ఉంది. అందుకే ఆయన చరణాల చెంత ఉన్న మనందరం అదృష్టవంతులం.

ఎప్పుడైనా సాధన కుంటుపడినప్పుడు, నిరాసక్తత కలిగినప్పుడు, శ్రద్ధ తగ్గినపుడు నూతనోత్సాహం పొందడానికి, పునరంకితం కావడానికి గురువర్యుల జన్మదిన భండారాలు ఎంతో సహాయపడతాయి. నాకు తెలిసి ప్రతి ఒక్కరూ ఈ భండారాకు రాగానే మొదట తీసుకునే నిర్ణయం “ఏమైనా సరే యిక నుండి నేను regularగా Prayerచేసుకుంటాను” అని. అంతకు మునుపు చేసుకోలేదని కాదు. కానీ యింకా serious అవ్వాలి అని మాత్రం తప్పక నిర్ణయం తీసుకుంటారు. కొద్ది నెలలో, కొద్ది రోజులో పాటిస్తాం కూడా. కాని తిరిగి ప్రాపంచిక బాధ్యతలో, ఆలసత్వమో, సంస్కారాల ప్రభావమో మళ్ళీ సాధన కుంటుపడటం గమనిస్తాము. ఇది కూడా చాలావరకూ అందరి అనుభవమే. ఈ పరిస్థితి మారే అవకాశం ఉందా? తప్పకుండా ఉంది. అదే మన సిద్ధాంతం యొక్క ప్రత్యేకత.

పూజ్య బాబూజీ మహారాజ్ మనకు "సత్సంఘ్' లు యిచ్చారు. దానికంటే ముందు "వ్యక్తిగత సిట్టింగ్స్ (Individual sittings)" కి అవకాశం మనకు యిచ్చారు. ఇది కూడా ఆయన మనకిచ్చిన వరమే. మాటి మాటికి 'వరం (boon))' అనే పదాన్ని మీరు ఎందుకు వాడుతున్నారని అనుకుంటారేమో. ఎందుకంటే ఈ అవకాశం మరెక్కడా లేదుకాబట్టి. ఒక పిల్లవాడు గణితం (Maths) నేర్చుకుంటున్నాడని అనుకుందాం. చేస్తున్నది వాడే. కానీ ఏదో సందేహం వచ్చి వాడి లెక్కల సాధన ఆగింది. ముందుకు సాగడం లేదు. అప్పుడొక సమర్థుడైన ఉపాధ్యాయుడు అందుబాటులో ఉండి ఆ సమస్యను తీర్చి అర్థమయ్యేవిధంగా బోధించాడనుకుందాం. ఆ పిల్లవాడు రెట్టింపు ఉత్సాహంతో తనపని తాను చేసుకుంటూ పోతాడు. ఈ విధంగా వాడికి వీలయినంతవరకూ సరైన శిక్షణ దొరికితే వాడూ కొద్దికాలంలో మరో ఉపాధ్యాయుడిగా మారొచ్చు. లేదా తానెంచుకున్న వృత్తిని సమర్థవంతంగా చెయ్యొచ్చు.

ఇక్కడ రెండు పాత్రలను మనం గమనిస్తాం. ఒక్కటి విద్యార్థి పాత్ర. మరొకటి ఆధ్యాపకుని పాత్ర. ఇద్దరూ ఎవరిపని వారు చేస్తూ, ఒకరికొకరు సహకరించుకొనినపుడు ఫలితం అద్భుతంగా వెలువడింది.

అదేవిధంగా ఇక్కడ అందరం 'బ్రహ్మవిద్య' కోసం వచ్చిన విద్యార్థులము. మన గురువు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటాడు. సమర్ధవంతుడు కూడా. కానీ వ్యక్తిగత సాధన చేసినపుడే, యిబ్బంది కలిగినప్పుడే, సమస్య వచ్చినపుడు ఆయన సహాయం కోరగలం. ఆయన దానిని తీర్చగలరు. కాబట్టి గురువు శిక్షణలో సహకరించడానికి మన పాత్రను మనం పోషించాలి.

ఈ సందర్భంగా సహకారం గురించి (ఎలా సహకరించాలి, ఇంకా ఏం చేయాలి అని) నా మనసుకు కలిగిన కొద్దిపాటి ఆలోచనలను మీ సోదరిగా మీ ముందుంచుతున్నాను.

1. ధ్యానంలో మనం గురువర్యులను హృదయంలోకి ఆహ్వానించి వేచి ఉంటాం. ఆయన కృపను పొందుతాం.
2. క్షాళన (Purification): ఇది మనం చేసుకోవలసినది, సాధనలో ఈ భాగాన్ని విస్మరించరాదు.
3. మన సాధనలో క్షాళన ప్రక్రియ చాలా ప్రాముఖ్యమైనది. దైవత్వం పవిత్రమైనది. అమలమైనది. ఆట్టి దైవత్వాన్ని మన హృదయంలోకి ఆహ్వానించినపుడు మన హృదయంకూడా పవిత్రంగా ఉండాలి. పవిత్రంగా ఉంచుకోవాలి. ఇది అభ్యాసీ యొక్క ప్రథమ కర్తవ్యం. మనం స్వయంగా చేసుకోవలసినది. మన సాధనా పద్ధతిలో పూజ్య

బాబూజీ మహారాజ్, నిర్మలీకరణ చేసుకునే పద్ధతి యిచ్చారు. ఇది ఒక విశిష్టమైన విధానము. మన సాధనా పద్ధతిలోనే ఇది పాటిస్తున్నాము.

4. అతిముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ నిర్మలీకరణ విధానంలో ఆలోచన యొక్క మూలశక్తిని మానవ సంకల్పముగా (సంకల్పబలముతో) వినియోగించి సస్కారములను వదిలించుకుంటాము.
5. ఈ ప్రక్రియవలన మన సంకల్పశక్తి బలీయమవుతుంది. మనసు తేలికపడుతుంది. సంస్కారాల తాకిడి తగ్గడంవలన తేలికదనాన్ని అనుభవిస్తాము.
6. మనం బుద్ధిపూర్వకముగా ఏర్పరచుకొనిన చైతన్యమే, మన అంతర్గత చైతన్యంగా ఉంటుంది. ఆ అంతర్గత చైతన్యం నిర్మలం మరియు పవిత్రం కావాలంటే, బుద్ధిపూర్వకంగానే సంకల్పంతో మన మనసుపై ఏర్పడిన ముద్రలను మరియు ప్రభావాలను తొలగించుకోవాలి. (Internal consciousness is intentional consciousness).
7. మనసును, హృదయాన్ని ఉపయోగించి చేసే ప్రతి పని యొక్క ప్రభావము దాని తీవ్రతను బట్టి, సంస్కారంగా ఏర్పడుతుంది.

8. ఈ ఆలోచనలే మనకు ఉదయం ధ్యానంలో వస్తూ ఉంటాయి. మనం అవి అవరోధాలుగా భావిస్తాము. ధ్యానం చేయలేము. ఇవి బయటినుండి వచ్చేవికావు. మనలోపలినుండి బయటకు వస్తాయి. కాబట్టి వీటిని ఏరోజుకారోజు, సాయంత్రం 30-40 ని. వరకూ నిర్మలీకరణ ప్రక్రియద్వారా తప్పక వదిలించుకోవాలి. అప్పుడే మనం గురువర్యుల కృపను గ్రహించ గలుగుతాము. త్వరితగతిన అభివృద్ధి చెందలగలము.
9. నిర్మలీకరణం వలన బాహ్య నిశ్శబ్దత నుండి అంతర్గత నిశ్శబ్దతను పొందుతాము. ఆ విషయం మనసు గ్రహిస్తుంది.
10. అంతేకాక అనవసర విషయాలజోలికి వెళ్లకుండా ఉండటం, ప్రతీ విషయాన్ని గట్టిగా మనసుకు తీసుకోకపోవడం, ఇష్టాలు, అయిష్టాలు తగ్గడం, ప్రతిదీ సానుకూలంగా స్వీకరించడం, స్పదించడం వంటి గుణాలు కూడా ఏర్పడి, వృద్ధిచెందుతాయి.
11. వ్యతిరేక భావాలు – ఈర్ష్య, అసూయ, ద్వేషం, పోటీతత్వం, పోల్చుకోవడం, అసంతృప్తి ఇంకా మరెన్నో చాలావరకూ తగ్గిపోతాయి.
12. ప్రశాంతగా ఉండగల్గడం, ప్రేమించడం, ఎదుటివారి ఆలోచనలను, భావాలను, మన్నించగలగడం, తృప్తి

చెందడం వంటి ఎన్నో గుణాలు అలవాడడానికి దోహదపడుతుంది. దశాదేశాలను పాటించడం, జీవన విధానంగా మలుచుకోవడం సులువవుతుంది.

13. కాబట్టి మన సాధనలో మనల్ని మనం నిర్మలీకరించుకోవడం ద్వారా మనం పూజ్య గురుదేవులకు సహకరించాలి. సత్సంఘ్ లకు వీలయినంతవరకూ వెళ్ళడం చేయాలి.

14. ఇక్కడ పూజ్య సార్ (శ్రీ కె.సి.నారాయణ గారు) వ్రాసిన శ్రీరామచంద్ర రాజయోగము – ఒక పరిచయము అనే పుస్తకం నుండి కొన్ని వాక్యాలు మీముందుంచుతాను.

"పరిపూర్ణంగా అన్ని ఆదేశాలను (దశాదేశాలను) ఆచరించాలంటే అన్ని కోశాలలో పారిశుధ్యత అలవరచుకోవాలి. అది వివేక, వైరాగ్య, (భగవదనురాగ) మూలాలను మన సొంతం చేసుకోవాలి. అంటే 1వ మరియు 2వ గ్రంధులందు మన యాత్ర బాగా జరగాలి. ప్రశిక్షకుల వద్ద పుచ్చుకొన్న ప్రాణాహుతి ద్వారా వచ్చిన స్థితిని సొంతం చేసుకోవాలి. అంటే హృదయంలో మన భావనలు నిమ్నస్థితికి పోకుండా, ఉత్తమ స్థితికి మళ్ళించాలి. అంటే మన భావనలు ప్రయత్నపూర్వకంగా ఉత్తమంగానే ఉంచుకోవాలి. ఇది రావాలంటే **సత్ సంఘ్**_క్రమం తప్పక చేస్తుండాలి. పూజ్య గురుదేవుల పుస్తకములను

చదువుతూ వాటిపై, ఈ ప్రయాణంలో మనకంటే ప్రగతి చెందిన వారి సమక్షంలో ఉంటూ, మనకు గురుదేవులు ప్రసాదించిన స్థితిని గురించి మననం చేసుకుంటూ అనవసరమైన చర్చ నివారించుకుంటూ యుండాలి. ఇది మనకు మన ధ్యేయము లగ్నమై యున్నప్పుడే సాధ్యమవుతుంది." (పేజీ.62-2009 ముద్రణ)

15. పూజ్య సార్ తమ అనుభవాన్ని తెలుగులో చదివే అభ్యాసీల కోసమై 'శ్రీరామచంద్ర రాజయోగము – ఒక పరిచయం' అనే ఈ పుస్తకం ద్వారా అందించారు. ఈ పుస్తకంలో మొదటి భాగంలో 'ముచ్చట' ద్వారా శ్రీ రామచంద్ర రాజయోగము యొక్క పరిచయం ఉంది. రెండవ భాగంలో రామచంద్రుని రాజయోగము – ఆధ్యాత్మిక లక్ష్య సాధన ఉంది.

16. ఈ పుస్తకము ఎంతో అమూల్యమైనది. పూజ్య సర్, అందరికీ అర్థమయ్యే విధంగా సాధకులకు అవసరమైన అన్ని విషయాలను వివరించారు. ఇది పదే పదే చదివినపుడు మనసాధనకు ఎంతో దోహదపడుతుంది.

17. వ్యక్తిగత సిట్టింగ్స్ కూడా చాలా ఆవసరము. ఇక్కడ వ్యక్తిగతంగా మనకు అవసరమైన విధంగా నిర్మలీకరణం చేయడం, అధోముఖం నుండి ఊర్ధ్వముఖం వైపు మన భావసరళిని మరలించడం, అదేవిధంగా వివేక, వైరాగ్యాలు,

భగవద్భక్తి, ప్రేమ, తృప్తి, ఆనందం, సేవాభావం, లక్ష్యం కోసం తపన, శరణాగతి, పరహితం, పరసుఖం కోరడం వంటి అనేక భావాలు స్థితులు, గతులు మన ప్రశిక్షకులు కలిగించడానికి తోడ్పడతాయి. మన ప్రయాణంలో ప్రాణాహుతియే మనకు యింధనం, ఊపిరి. ఈ పద్ధతిలో మనకు పరివర్తన చెంది ఎదిగే అవకాశం ఉంది. ఉన్నతంగా జీవించే భాగ్యం కలుగుతుంది. భావదారిద్ర్యం వదిలి హృదయ సౌభాగ్యం కలుగుతుంది. అంటే దైవీ గుణాలతో నిండిన హృదయం, వినమ్రతతో కూడిన విశాలమైన హృదయం. ఎదుటివారి భావాలను (ఈ ఆధ్యాత్మిక నేపధ్యంలో) స్వీకరించి, ఆదరించే ఔన్నత్యం, అన్నిటికంటే ముఖ్యమైనది శిక్షణ. ఇట్టి శిక్షణ ప్రపంచంలో ఎక్కడా దొరకదు. మనకు ఈ విలువ తిరిగి గుర్తుకు రావడానికి పదే పదే చెప్పుకుంటున్నాము. మన Trainer Pujya Sir Blemish కన్పిస్తే కోప్పడతారు. తిరిగి ఆప్యాయంగా చేరదీస్తారు. ప్రేమ స్వరూపులు. అలాగే ఇతర trainers. They condemn the act or thought or attitude but not the person. The change that comes out is commended. Well appreciated. That is love, Real love. They are the real well wishers. A person who not only wish but will for a positive

change and change in the right direction and somehow brings out the change in a abhyasi is the real trainer.

18. మన సంస్థలో అందరూ ఆధ్యాత్మికంగా ఎదుగుతున్నారు. ముందుకు సాగుతున్నారు.  ప్రతి ఒక్కరిలో ఎంతో మార్పు ఉంది.

19. మన సహకారం మరో విషయంలో కూడా అవసరం అన్పిస్తోంది.  మనకు Path of Grace పుస్తకము యివ్వబడింది.  అది ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ఆద్యంతం తెలుపుతుంది.  ఎవరి ఎదుగుదలను బట్టి వారికి అది అర్థమవుతుంది.  అనుభవంలోకి వస్తుంది.  ఈ పుస్తకము చివరలో ఆన్ని పట్టికలు ఉన్నాయి.  అందులో చాలా Positive qualities, కొన్ని negative attitudes యివ్వబడ్డాయి.  పూజ్య సర్ చాల serious సాధకులు కనుక, ఎంతో సూక్ష్మంగా గమనించి, నిర్ధారించుకొని ఈ విషయాలను మనతో పంచుకున్నారు.  సాధకులు తమ సాధనలో ఎక్కడైన అప్రియమైన భావాలు, ఆలోచనలు, ఉదా: దురభిప్రాయం (prejudice), ఇతరుల ఎడ తక్కువ భావం, అసూయకు సంబంధించినవి, ద్వేషభావాలు, పోల్చుకోవడం, పోటీ పెట్టుకోవడం (ఇవి సాధారణమైనవే

కావచ్చు). ఆటంక పరుస్తున్నాయా? అనే విషయం గమనించుకొని బయటపడగలిగితే తప్పక అధిగమిస్తారు. అప్పుడు పురోగతి మరింత వేగంగా ఉంటుందనిపిస్తుంది. మన నీడే మనకు అవరోధం కాకూడదు కదా? మార్గాలు మనందరికీ తెలుసు. దీనావస్థతో రాత్రి చేసే ప్రార్థనలో మన:స్ఫూర్తిగా మనసు విప్పి ఆయనకు విన్నవించుకోవడం.

20. నిజంగా trainer దగ్గర బిడియపడకుండా హృదయం విప్పి చెప్పుకోవడం.

21. కనీసం డైరీలో రాసుకోవడం. ప్రతికూల భావాలనుండి మనసు బయటపడాలని, మనం మన: స్ఫూర్తిగా కోరుకుని, పదేపదే ప్రార్థించడం, బయటపడడమే మన సహకారం.

22. ఒక అభ్యాసీగా ఎన్నో మార్లు ఇటువంటి భావాలు కల్గినప్పుడు ఆయన కృపతో బయటపడడం జరిగింది. ఆ స్థానంలో Positive feelings develop అయ్యాయి.

మన గురువుగారు ఆయన తానుగా లేడు. తనను అందరిలో అందరితో పంచుకున్నాడు. అందరినీ ఆయనలాగా మలుచుకుంటున్నాడు. మార్పుచెందడం మన కర్తవ్యం. అదే ఆయనకు మన మర్పించే ప్రతిఫలం. శ్రీరాచంద్ర చైతన్యంతో నిండిన హృదయ కుసుమాలతో, ఆయనపై గల నిజమైన ప్రేమ

బంధంతో మాలను అల్లి ఆయన కంఠాన్ని అలంకరించాలి. ఆయన సందేశ సుగంధాన్ని, పరిమళాలను నలుదిశలా వ్యాపింపజేయాలి. అదే జీవిత సార్ధకత. అదే మనందరికీ ప్రసాదించమని మన:స్ఫూర్తిగా మన పూజ్య గురుదేవులను ప్రార్ధిస్తున్నాను.

ప్రణామములు.

**ముక్తి అంటే అందరికి ఇష్టము. కాని "ముక్తినుండి విముక్తులగుటకు" కొద్దిమంది మాత్రమే ప్రయత్నిస్తారు. సమర్థ గురువునకు సంపూర్ణ విధేయతవల్ల ఉన్నత స్థితి లభిస్తుంది.సత్‌తత్వంతోనే పరిపూర్ణ బంధము వ్యక్తిని అన్ని ఇతర బంధాలనుండి విముక్తుని చేస్తుంది.**

**- పూజ్య బాబూజీ మహరాజ్**

# Means : 1. Satsangh, 2. Practice

**- Samarth Guru Mahatma Sri Ram Chandraji Maharaj of Fatehgarh**

Worship of the Worthy Master should be done. Association with Reality is called Satsang. Practice is the name of the practice of the means of union.

The definition of a Sat-Guru is that:

(1) he should attach himself to Reality; i.e. he should dwell in the fourth state and in the Jivanmukta condition;

(2) he should have practised yoga (Sabda-Abhyasi) and by means of this practice he should have control over the inner regions of the human brain;

(3) he should have glittering eyes and a broad forehead;

(4) he should have knowledge of devotion, knowledge and work (Bhakti, Jnana, Karma), and should be able to answer questions but should not bind the tongue of the questioner;

(5) he should concern himself with spiritual things, i.e. he should pay attention towards them. These are all ordinary characteristics. But the real inner qualification is that he should be able to satisfy his disciples by imparting the Divine grace (transmitting grace) through the awakened inner vision.

Control the mind in the third plane,
Supreme knowledge springs from this yoga;
When this condition is seen in the head

Thousand-petalled lotus will open.
This multiplicity is the (dwelling) place of Virat
The Brahmanda agoing was seen thus;
Attention was caught in the bower of the Lord
Light was seen and Divine sound heard,
Sound of the bell and conch pleasant,
Talks sweet and the sign of light,
Sound was heard and light Divine was seen
Attention was arrested, descended bliss divine,
Mind is engrossed in love supreme
Thrilling delight in holy name.
Dwelt in the Sahasra Lotus for some days
A desire arose for the second stage
Ascended the curved way, ran to Trikuti
And saw the light of Om.
The sacred Om and grace of Master,
Ripples of the mind, these two will conquer;
This is the golden place of Master
A jubilee of words of Satsang inner.
Red sun and the flag of red colour
Sound of Om and tabor to hear.
Fix the glance at one spot
Hear the sound with attention rapt
Keep the body in a steady position
Then alone comes the further vision.
One who perfects meditation at Trikuti
Is called a saint, master of the body;

This is the inner practice, brother,
Here begins the path of Master.
Heading towards the region of Zero,
Inborn duality suits the mind;
Drink the nectar of cool moonlight
One who gets this, is the most fortunate.
Pleasant sound of violin and Sarang
Heard inside and began to swing.
See the form of fixed mind
Dance in the mansion of nothingness.
See and examine your own condition
Have permanent repose in bliss.
Where pitch darkness pervades
Fixed attention can't be recognised;
Trance of nothingness undisturbed
How can its vastness be described?
Top of the Brahmarandhra pleasant
Was attained by the name potent.
Shines there the sun of seven colours
Hear the sweet violin and rejoice.
Bathe in the Manas-lake divine
Know the flight and The way of the Swan.
Washing the dirt and vice of this age
Become pure as the sage.
Separating the milk from water
Become the Swan of the highest order.

# THE MEANS

**- Pujya Babuji Maharaj**

There are numerous means and practices prescribed for Realisation, out of which we have to choose that which guarantees speedy success. Now what that may be let each person judge for himself. For a hint I quote below the judicious opinion of Swami Vivekananda on this point. “It is Raja Yoga alone that successfully leads a man up to the highest level of approach, and none but one having the capacity to apply his own internal powers through Pranahuti is fit for being a guide or master.” I may also assure you that Hatha Yoga has no access beyond ajna chakra. Besides, there is another serious defect in it. When we start with the bodily exercises of Hatha Yoga, the consciousness of our physical efforts with the idea of self in the background also remains all through. Thus the ego instead of reducing goes on increasing thereby. But that is not the case with Raja Yoga where one proceeds with subtlest means for silencing the ever-active tendencies of the mind. Besides, in practicing this one is always away from the idea of the body since he has fixed his attention upon the subtlest.

Grihastha ashrama is not a bar in gaining the Real. I think this is the best ashrama in which higher approach is easily

possible. I am a grihastha and my master was also one. I assure you that a perfect saint may be found in this ashrama alone. We perform our duties and remember Him as the Ultimate Reality. Duty is itself worship if the idea that it is the order of God remains in the mind.

The method of meditation on the heart is to think of the Godly light within it. When you begin meditation in this way please think once only that Godly light within is attracting you. Do not mind if extraneous ideas intrude during meditation. Let them come, but you go on with your own work. Sit in an easy posture for one hour in the morning in quite a natural way. If you require the philosophy of this method I shall reveal it to you after sometime. You should only meditate. You should not struggle with the ideas and thoughts which generally come in during meditation. Concentration is the result of meditation. Those who want concentration for the sake of meditation and force their mind to it generally meet with failure. It must be remembered that while practicing these methods one should not force his mind too much, but only sit in a normal way. Sit in an easy posture for one hour in the morning in quite a natural way. It is better to sit in the grey of the morning for meditation or, if that is not possible, then at any fixed hour convenient to you, the abhyasi. Do not feel disturbed by the outer things but remain engaged with your work, thinking that they are in a

way helping you to feel the necessity of greater absorption in your practice.

In the evening sit again in the same easy posture for half an hour and think that the complexities, the net-work of your previous thoughts and grossness or solidity in your body, are all melting away or evaporating in the form of smoke from your back side. It will help you in purging your mind and make you receptive of the efficacious influence of our great master. As soon as I find that you are free from undesirable matter I will take appropriate action. We soar high by awakening and cleaning the chakras and the sub-points thereof, taking up kundalini also in the end, with which the abhyasi has nothing to do by himself. It is exclusively the outlook of the master.

To impart spirituality really takes no time for a guide of high calibre like my master. The time is mostly spent in effecting the making of the abhyasi. We should proceed with our abhyas with faith and devotion, and the thing desired will come to us by itself.

I have often met the heads of various sansthas, and to my greatest surprise and sorrow I have found not only transmission sadly missing everywhere but also that to most of them it was quite a stranger. Swami Vivekananda had that capacity but such personalities are always rare. Personalities

like my revered master are not accidentally born. They come down only when the world waits for them in eager expectation. Such higher personalities or incarnations come down in material form to remodel the ways and methods of upasana in accordance with the need of the time. So was the case with Lord Krishna, who was a great master of his time. My revered master too has modified the system, adjusting it to the needs of the present time. His most wonderful invention in the spiritual field is the one related with the abhyasi's approach to the Central Region, as stated in the Efficacy of Raj Yoga. I am following in the footsteps of my great master. Often people ask me to infuse into them the Godly force or energy up to the highest degree all at once. To be frank I am always eager to do so, but to my regret I seldom find the necessary capacity in the abhyasi. The delay caused is only on account of that deficiency, and for that I cannot be blamed as a miser by any means. All that I possess is for all humanity. I am bound by the sacred pledge given to my master as guru-dakshina, to spread spirituality far and wide without any reserve or distinction. I am doing it now and will go on with it all my life. You must not, however, be disappointed. If you have really entrusted your case to me I promise my full support for your perfection provided you too do the needful.

As to how the mind should be kept engaged, I may relate to you what I did during my period of abhyas. My master was

everything to me as He is today. I meditated upon his form within my heart and outside as well. But I do not recommend this to you for you have not seen him. The benefit I derived from this process is beyond words to describe. Some people may have objection to it though the 37th Sutra of Patanjali's ‘Yoga Darshana' fully supports it. (Vitaragavishayam va chittam I.37) I am not at all in favour of meditation on the pictures of saints. Constant remembrance of God is, of course, a special feature in spirituality. The same I recommend to you to try, besides your usual practice. The method for cultivating constant remembrance is to think with firm conviction during your leisure hours, in office or at home, in the street or in the market, that God is pervading all over and everywhere and you are thinking of Him. Try to remain in the same thought as long as you can.

I am glad that you are eager to reach the stage of vairagya you will attain it without doubt, but only when you are sufficiently cleaned; and it depends upon you as well, for which you are advised the evening practice. I feel you are improving spiritually, for which I give you a hint to understand. You must be feeling lightness, though only a little, which is a sign that complexities are melting away gradually and the spiritual force is flowing into you. Try to feel it and inform me accordingly. If you do not get time for meditation during the day then do it when you go to bed, or after midnight (after a short sleep) when everything around

is calm and quiet. In that case proceed first with the cleaning process fixed for the evening. Do it for about fifteen minutes and after it devote an hour or so to meditation as directed.

We should not weaken ourselves by thinking of past karmas. We should always try to attempt the highest in order to make the future bright. It is very difficult to have all favourable circumstances in this worldly life. What we are to do is to adjust ourselves to the conditions as best as we can, and to utilise them to our greatest advantage. Constant remembrance will greatly help you in such cases also. The domestic problem is acute everywhere, but we have to put up with it somehow.

One thing more by way of practice is to offer daily the following brief prayer at bed time, in the most suppliant mood and with a heart overflowing with Love for the Divine.
**"O Master!**
**Though art the real goal of human life,**
**We are yet but slaves of wishes,**
**putting bar to our advancement.**
**Thou art the only God and Power**
**to bring us up to that stage."**

Repeat the above in your mind once or twice and meditate over it for a few minutes.

The prayer must be offered in such a way as if some most miserable man is laying down his miseries with a deeply afflicted heart before the Supreme Master, imploring His mercy and grace with tearful eyes. Then alone can he become a deserving aspirant of spirituality.

Whatever comes into action is always in accordance with the will of God who is the actual doer. The difficulty arises when we link it with our own will or action, thinking it to be the result of our efforts. We rejoice at success and feel aggrieved at failure merely for that reason. This is the only thing which serves to keep us in bondage. The absence of this egoistic feeling means the advent of real potent vigour. How can this be achieved? Only by linking the self with the great power of the Divine. Doing so, we go on covering stage after stage and we get closer and closer to Him. It is a pity to find only a few persons trying to link themselves with the Supreme, not to speak of achieving complete negation. For that the only path is that of surrender, though it is a pretty hard task especially for those who are overloaded with their own weight.

Discipline is the elementary step of surrender. If it is not possible to adhere to mental discipline in the beginning, one can take up at least the physical discipline to start with. After that if the teacher's capability is well-established upon the mind, and the pupil too is a sincere seeker of Reality, mental

submission will begin to develop by itself. When he has set his foot on the lowest rung of the ladder the next one will be in his sight by itself. When the pursuit is taken up thus, love and devotion will begin to develop automatically, especially when one is convinced of the merits of the teacher. I am not sure whether all those associated with me have craving for realisation or not. If they have, these things must have developed in them automatically. There must be in their heart an interest for that, and the interest develops only when one feels firmly attached to the goal. Some may however sit by me only to have their mind at rest for a while. Even this may be worthwhile to me to some extent, for I may thereby be offering them some comfort for a while at least. But that alone is not enough. There may also be some who like to associate with me on the basis of fellow-feeling and friendship, not of course taking into account anything of spirituality. This also may not be too little for me, because I greatly rejoice and feel refreshed when I find anyone bearing in his heart love for me. But why after all should anyone bother about it for my sake when there is a lot for him in the world to love and like? He alone who is himself lost, or at least likes to be lost, or is even willing to lose all, may perhaps be inclined towards me. My tendency of mind is somewhat peculiar. Having lost myself in toto, I now like others to trace me out. I believe a wise man will never come up for it. That may be the reason why I fail to excite emotion in the heart of others because in me that too is lost like my

own being. When that is the case, what else then remains in me for a clue to help them to trace me out? The idea will be more clear if one develops a similar type of Divine intoxication.

* * *

Power of transmission is a Yogic attainment of a very high order by which a Yogi can infuse by his own will force the Yogic energy or Godly effulgence within any one and remove anything unwanted in him or detrimental to his spiritual progress.

\- **Pujya Babuji Maharaj**

# Determination

***- Pujya Babuji Maharaj***

What I want is that all of you rise as sun of spirituality!
But how is it possible?
When you do not let the shadow of earth eclipse the sun

And when that is possible?
When you orbit in such a way as your movement be direct.

How to find this orbit?  How to move direct?
By keeping the destination in full view.

How to remember the destination?
By becoming one with it

And when can a person be one with that?
When you lose yourself.

And how to lose oneself?
By bearing no other thought in the heart than that

And how is that possible?
By practice

How practice is possible?
Through love and interest.

How love and interest can be engendered?
By remembering constantly.
And how constant remembrance be cultivated?
Through determination.

How determination is possible?
When we gird up our loins to sacrifice our pleasures and to shake off idleness.